# పులి మీద పుట్ర



అడపా చిరంజీవి

# పులి మీద పుట్ర

"ప్రభూ! మన పొరుగునున్న కుంతల దేశంలో యుద్ధ వాతావరణం కనిపిస్తున్నదని వేగులు వార్త తీసుకొచ్చారు" అన్నాడు మహామంత్రి శ్రీముఖుడు.

"ఎవరితో వారికి వైరం?" సాలోచనగా అడిగాడు నందివర్ధన మహారాజు.

"కుంతల దేశానికి పొరుగునున్న శంభర రాజ్యంతో వైరం ప్రభూ!"

"సమరానికి కారణాలు తెలిసాయా?"

"ప్రత్యేక కారణాలంటూ ఏమీ లేవు ప్రభూ! బలహీనుడిపై బలవంతుడు చేసే దాడి అనవచ్చు. ఇతర రాజ్యాలను కొల్లగొట్టాలనే దురాలోచన. రాజ్యాన్ని విస్తరింపజేసుకోవాలనే కాంక్ష ఎంత బలీయమైనదో మీకు తెలియనిది ఏముంది?" అంటూ పెదవి విరిచాడు శ్రీముఖుడు.

అప్పటివరకు వారి సంభాషణను మౌనంగా వింటున్న యువరాజు జయశీలుడు వారికి అడ్డు వచ్చాడు.

అక్కడ ఇంకా కొందరు రాజకీయ ప్రముఖులున్నారు.

"నాన్నగారూ... మధ్యలో ఆటంకపరచినందుకు క్షమించండి. అత్యవసరంగా ఏర్పాటు చేసిన ఈ రహస్య సమావేశానికి నన్నెందుకు పిలిచారో

అర్థం కావడం లేదు...” సందిగ్ధంగా ప్రశ్నించాడు జయశీలుడు.

నందివర్ధన మహారాజు చిరునవ్వుతో చూసి “నాయనా! నా తదనంతరం రాజ్యపాలన చేపట్టవలసింది నువ్వే కదా! ప్రజారంజకంగా రాజ్యపాలన చేయడానికి ప్రతి విషయాన్ని నీకు తెలియజేయడం మంచిదని మహామంత్రి యోచన...” అని చెప్పాడు.

“విజ్ఞులైన మీరంతా వుండగా ఇవన్నీ నేను తెలుసుకోవడం అవసరం అంటారా మంత్రివర్యా?” వినమ్రంగా అడిగాడు జయశీలుడు.

“కోట బయట, రాజ్యం ఆవల జరుగుతున్న రాజకీయ పరిణామాలు మీరు ఇప్పటినుంచి తెలుసుకోవడం అవసరమే యువరాజా!” అన్నాడు శ్రీముఖుడు.

“అయితే తదుపరి విషయమేమిటో చెప్పండి...”

“కుంతల దేశపు రాజు పాండ్యవర్మ మనకి మిత్రుడు కాదు. అలాగని వారితో శత్రుత్వం లేదు. మన రాజ్యాల మధ్య రాకపోకలు మాత్రం ఉన్నాయి. ఇప్పుడు కుంతల, శంభర రాజ్యాల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాల కారణంగా మన దేశానికి చేటు సంభవిస్తుందేమోనని సందేహం”

“శంభరులకు మనం భయపడటమా!” ఆశ్చర్యంగా అతడి భృకుటి ముడిపడింది.

“శంభరులు మహాక్రూరులు. మనకంటే బలవంతులు. కుంతల రాజ్యం వారి వశమైతే, ఆ తర్వాత ఆ క్రూరుల దృష్టి మనమీద పడవచ్చు. దేశ భద్రత విషయంలో మనం సమాలోచన చేయవలసిందే...”

“మీ యోచన ఏమిటో సెలవివ్వండి మహామంత్రి...” అన్నాడు నందివర్ధన మహారాజు.

“క్షమించండి మహారాజా! ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి ప్రణాళిక

చేపట్టాలో అర్థం కావటం లేదు. అందుకే అసలు సమస్యను మీ ముందుకు తీసుకొచ్చాను" అంటూ శ్రీముఖుడు మౌనం వహించాడు.

"కుంతల రాజుతో మనం స్నేహం కలుపుకుంటే..." అర్థోక్తిగా ఆగిపోయాడు అక్కడ సమావేశంలో పాల్గొన్న రాజోద్యోగి.

"అప్పుడు శంభరరాజు మన రాజ్యం మీద కత్తి కడతాడు.." చెప్పాడు శ్రీముఖుడు.

"శంభరుడితో చేయి కలిపితే..." మరొక రాజోద్యోగి సలహా చెప్పాడు.

"క్రూరులతో మనకి పొత్తు ఏమిటి? శాంతికాముకులమైన మనకిది పాడి కాదు!" గంభీరంగా పలికాడు జయశీలుడు.

"బాగా చెప్పావు నాయనా! మన వింధ్య రాజ్య ప్రతిష్ట, పరిపాలనా విధానం లోకానికి తెలుసు. దుష్టులతో మనకి సాంగత్యం అవసరం లేదు. కాని, ఇప్పుడేమిటి మన కర్తవ్యం..." అంటూ మహారాజువైపు చూశాడు మంత్రి.

అక్కడ సమావేశమైన వారిలో ఒక్కడు కూడా పెదవి విప్పలేదు. మార్గాంతరం ఎవరికీ తోచకుండా ఉన్నది.

విగడియ తర్వాత జయశీలుడు తల పంకించి "ఈ సమస్యను నేను పరిష్కరిస్తాను" అన్నారు దృఢ సంకల్పంతో.

"అదెలా నాయనా!" అని ప్రశ్నించాడు శ్రీముఖుడు.

"మంత్రివర్యా! కుంతల రాజ్యంలో ప్రవేశించి, శత్రువుల పన్నాగాన్ని పటాపంచలు చేస్తాను.." అంటున్నప్పుడు అతని గొంతు గంభీరంగా మారిపోయింది.

"జయశీలా! నీ వ్యూహం ఏమిటి?" అని ప్రశ్నించాడు నందివర్ధనుడు.

"నాన్నగారూ! కుంతల రాజ్యం మీద కన్ను వేసిన శత్రువులు అక్కడ ఖచ్చితంగా తారసపడతారు. అప్పుడు నా వ్యూహాన్ని పరిస్థితులకు అనుగుణంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Puli+Meeda+Putra**

* * *